# గ్రూపు-1, 2, 3, 4 సిలబస్ ఖరారు

- కొత్తగా తెరపైకొచ్చిన గ్రూపు-3 పాఠ్యాంశాలు
- సుస్థిర అభివృద్ధి..పర్యావరణ పరిరక్షణ అంశాలకూ స్థానం
- ఆబ్జెక్టివ్ పరీక్షల్లో రుణాత్మక విధానం:ఛైర్మన్ వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు-1, 2, 3, 4 సిలబస్‌ను ఖరారు చేసింది. తొలుత ప్రకటించిన గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-4 సిలబస్‌నే కాకుండా గ్రూపు-3 సిలబస్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పంచాయతీరాజ్ కార్యదర్శుల పోస్టులను గ్రూపు-3 కింద నిర్దేశించింది. దీనిని అనుసరించి కూడా సిలబస్‌ను ప్రకటించింది. పూర్వంలో ఉన్న దానిని అనుసరించే మార్పులు, చేర్పులతో కొత్త సిలబస్‌ను ఖరారు చేసినట్లు ఏపీపీఎస్సీ అధ్యక్షుడు ఉదయ్‌భాస్కర్ తెలిపారు. తొలుత గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-4 ఉద్యోగాల సిలబస్‌ను సంబంధిత సబ్జెక్టుల నిపుణులతో కొత్తగా తయారు చేయించి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించింది. వచ్చిన స్పందనను సీనియర్ నిష్ణాతులకు పంపించి చివరిగా కొత్త సిలబస్‌ను ఖరారు చేసింది. కొద్దిరోజుల కిందటే ఇది వెలుగులోకి వచ్చింది. తాజాగా సుస్థిర (మిగతా 2లో)

# గ్రూపు-1, 2, 3, 4 సిలబస్

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అంశాలకు తగిన ప్రాధాన్యం ఇచ్చినట్లు ఏపీపీఎస్సీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఉదయ్‌భాస్కర్ తెలిపారు.

★ గ్రూపు-1 కింద ప్రిలిమ్స్‌ను ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించనున్నారు. జనరల్ స్టడీస్-మెంటల్ ఎబిలిటీ కింద జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యం సంఘటనలు, అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ స్థాయిలో వర్తమాన అంశాలు, భారతదేశ చరిత్ర, ప్రాచీన, మధ్యయుగ, ఆధునికం, ఆర్థిక రాజకీయ అంశాలు, భారత రాజకీయ వ్యవస్థ, ఆర్థిక వృద్ధి, పర్యావరణ సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, దత్తాంత అనువర్తన (డేటా ఇంటర్‌ప్రిటేషన్), తదితర అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. జనరల్ ఇంగ్లీష్ సిలబస్‌ను పదో తరగతి స్థాయిలో రూపొందించారు. గ్రూపు-1 మెయిన్స్‌లో జనరల్ ఎస్సే కింద మూడు సెక్షన్లు... ప్రతి దాంట్లో మూడు టాపిక్స్ ఉన్నాయి. ప్రతి వ్యాసానికి 50 మార్కుల్ని కేటాయించారు. పేపరు-2 కింద చరిత్ర, పేపరు-3 కింద భారత ప్రణాళికలు, ఇండియన్ ఎకానమీ, పేపరు-4లో భారతదేశ అభివృద్ధిలో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్రను ఉదహరించారు. పేపరు-5లో డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్‌ను పేర్కొన్నారు.

★ గ్రూపు-2 కింద మూడు పేపర్ల ద్వారా పరీక్షలను నిర్వహించనున్నారు. పేపరు-1 కింద జనరల్ స్టడీస్, పేపరు-2లో ఆంధ్రప్రదేశ్ సామాజిక సంస్కృతిక చరిత్ర, భారత రాజ్యాంగం-విహంగ వీక్షణం, పేపరు-3లో భారత ప్రణాళిక వ్యవస్థ, భారత ఆర్థిక వ్యవస్థను పేర్కొన్నారు. ఇందులోనే ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి-సమకాలీన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు.

★ గ్రూపు-3 సిలబస్‌లో పేపరు-1 కింద జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ముఖ్యమైన సంఘటనలు, అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ స్థాయిలో వర్తమాన అంశాలు, నిత్య జీవనంలో జనరల్ సైన్స్ ప్రాధాన్యం, ఐటీ, సమాచార, సైన్స్ రంగాల్లో తాజా పరిణామాలు, స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో ఆర్థిక అభివృద్ధి, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (సీబీఎస్ఈ-8, 9వ తరగతి స్థాయి), ఆంధ్రప్రదేశ్ జాగ్రఫీ, సుస్థిర పరిపాలన, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల ప్రశ్నలను ఇవ్వనున్నారు. పేపరు-2 కింద పేర్కొన్న సిలబస్‌లో పంచాయతీరాజ్ 1956, పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు, గ్రామీణ పేదల అభివృద్ధికి పథకాల అమలు, పంచాయతీరాజ్ శాఖలో ముఖ్యమైన పథకాల అమలు, వ్యవసాయ, చిన్నతరహా పరిశ్రమల ద్వారా గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో వచ్చే మార్పులు, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల ద్వారా మహిళా సాధికారిత, ఆర్థికాభివృద్ధి, స్థానిక సంస్థల్లో ఆదాయ, వ్యయాలు, సంక్షేమ పథకాలు, ఇతర అంశాలను పేర్కొన్నారు.

★ గ్రూపు-4 రాత పరీక్షను పదో తరగతి స్థాయిలో నిర్వహిస్తారు. పేపరు-1లో ఆర్థిక, సామాన్య, భౌతిక శాస్త్రం, చరిత్ర విభాగాల కింద ఇచ్చే సిలబస్‌ను కూడా ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. పేపరు-2 కింద మెంటల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, కాంప్రహెన్షన్ కింద డిస్క్రిప్టివ్, ప్యాసేజ్ కింద అభ్యర్థుల సామర్థ్యాలను పరీక్షిస్తారు.

## రుణ

అభ్యర్థులు గుర్తి
న్నట్లు ఛైర్మన్
విధానంలో మైన
ప్రశ్నకు సమాధ
అదే తప్పు అయి
వివరించారు. ఈ
న్నారు. లక్షలాది
వాటికి గ్రూపు-1
నిర్వహించేందుకే
సిలబస్‌కు అను
నుంచి పూర్తి స
మని వెల్లడించా
ఏపీపీఎస్సీ ద్వార
విషయం విదిత
ష్యత్తులో మళ్లీ
స్సీకి అధికారాల